క్లుప్తంగా

సోమవరప్పాడులో బ్రహ్మోత్సవాలు


ప్రత్యేకాలంకరణలో స్వామి, అమ్మవార్లు

దెందులూరు: సోమవరప్పాడులోని జనార్దన స్వామి, శ్రీదేవి,భూదేవి అమ్మవార్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల నిర్వాహకులు చలసాని శ్రీధర్ దంపతులు, సోమవరప్పాడు గ్రామ నాయకులు మాగంటి వీరేంద్రప్రసాద్ (బబ్బు) దంపతులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఆలయ ఆవరణలో కోలాటం నిర్వహించారు.

పేద కుటుంబానికి నిత్యావసర సరుకుల వితరణ


పెదవేగిలో పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్న చేయూత బృందం

పెదవేగి : పెదవేగికి చెందిన కందుల శివయ్య కొన్ని రోజుల క్రితం మృతి చెందడంతో ఆయన భార్య శివరాటాలు ఆర్థిక ఇబ్బందులతో తన తల్లి దగ్గరే ఉండి తన బిడ్డలను పోషించుకుంటోంది. శివరాటాలు కుటుంబానికి చేయూత సంస్థ ద్వారా రూ.10వేలు ఆర్థిక సహాయం, బియ్యం, నిత్యావసర సరుకులను టీం సభ్యులు శుక్రవారం అందజేశారు. ఇప్పటి వరకు చేయూత సంస్థ ద్వారా 97 నెలలుగా 97 కుటుంబాలకు ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులు అందించినట్లు చేయూత సంస్థ సభ్యులు తెలిపారు.

నల్లతుమ్మ చెట్ల నరికివేతపై కేసు నమోదు

పెదవేగి : ముండూరులోని కన్నసముద్రం చెరువులో నల్లతుమ్మ చెట్లు అక్రమ నరికివేతపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు పెదవేగి ఎస్సై వి.రాజేంద్రప్రసాద్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు 350 ఎకరాల విస్తీర్ణం గల చెరువులో అటవీశాఖ అధికారులు, పంచాయతీ అధికారులు నల్లతుమ్మచెట్లను పెంచుతున్నారు. ఈ చెట్లను కొంతమంది వ్యక్తులు అక్రమంగా నరికి తీసుకెళుతున్నట్లు ముండూరు పంచాయతీ కార్యదర్శి బాబ్జి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ముత్యాలమ్మకు కేజీ వెండి అందజేత


దాతలను సత్కరిస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం: పట్టణంలోని ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణ కర్త బవిరిశెట్టి మురళీకృష్ణ, పద్మకుమారి దంపతుల ఆధ్వర్యంలో ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పంచామృతాలతో, విశేష హారతులతో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు మిర్తిపాటి శ్రీనివాస్‌శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి విజయవాడకు చెందిన డాక్టర్ తమ్మ శ్రీరామ్, డాక్టర్ తమ్మ ఇంద్రాణి అమ్మవారికి వెండి చీర పూర్వక పాదపీఠం సింహాసనం నిమిత్తం అమ్మవారికి కేజీ వెండి సమర్పించినట్లు బవిరిశెట్టి మురళీకృష్ణ తెలిపారు. దాతలను ఘనంగా సత్కరించారు. ఆధ్యాత్మికవేత్త ధన కుమార్, చోడవరపు రంగా బ్రహ్మం, పెయింట్ శీను, దువ్వ రామకృష్ణ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే ముస్లింలకు గుర్తింపు


దిప్పకాయలపాడు మసీదు ప్రాంగణంలో నాగూర్‌ను సత్కరిస్తున్న ముస్లింలు

కొయ్యలగూడెం: ముస్లింలకు గుర్తింపునిచ్చింది నాడు మహానేత వైఎస్సార్ అయితే నేడు యువనేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మదీనా మస్జిద్ మత పెద్దలు అన్నారు.వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాల ద్వారా ఎంతో మంది పేద ముస్లింలు లబ్ధిపొందారని అన్నారు. శుక్రవారం దిప్పకాయలపాడు మస్జిద్ వద్ద వైఎస్సార్ సీపీ యూత్ నాయకులు నిర్వహించిన అభినందన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ మైనారిటీ సెల్ మండల కన్వీనర్‌గా గ్రామవాసి ఎస్‌కే నాగూర్‌ను నియమించడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఎస్‌కే మీర్జా, ఎస్‌కే మీరావల్లి, ఎస్‌కే అజీజ్ బాష, ఎస్‌కే ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

జాలిపూడిలో అందరూ లబ్ధిదారులే

- ఒక్కొక్కరికి రెండు లేదా మూడు పథకాలు
- వారి ఖాతాల్లో రూ.64.66 కోట్లు జమ



ఏలూరు రూరల్: ఏలూరు రూరల్ మండలం జాలిపూడి గ్రామస్తురాలు కాకర్ల వెంకాయమ్మ వైఎస్సార్ చేయూత పథకం ద్వారా రూ.18,750 అందుకుంది. ఆమెకు 60 ఏళ్లు నిండడంతో ఇప్పుడు నెలకు రూ.3 వేలు చొప్పున పింఛన్ అందుకుంటోంది. వెంకాయమ్మ కోడలు శ్యామలకు సుమారు రూ.6 లక్షల విలువ గల జగనన్న ఇంటి స్థలం మంజూరైంది. ఇంటర్మీడియట్ చదువుకుంటున్న కొడుకు నరేంద్ర కుమార్‌కు జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా రూ.15 వేలు అందుకున్నారు. ఇలా ఈ గ్రామంలో ప్రతి కుటుంబంలో ఇద్దరు లేక ముగ్గురు వ్యక్తులు సంక్షేమ పథకాల లబ్ధిదారులే. ఈ గ్రామ జనాభా మొత్తం 3,818. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాయని చెప్పడానికి ఈ ఊరే నిదర్శనం. ఈ గ్రామ ప్రజలు వైఎస్సార్‌సీపీ ఐదేళ్లపాలనలో రూ.64,66,04,512 అందుకున్నారు. ఉన్నత వర్గానికి చెందిన 14 కుటుంబాలు సైతం ఈబీసీ నేస్తం పథకం ద్వారా లబ్ధి పొందడం విశేషం. సంక్షేమ పథకాలు నేరుగా నగదు (డీబీటీ) రూపంలో రూ.21,33,29,583, ఇంటి స్థలం, వైద్యసేవలు తదితర వస్తు రూపంలో (నాన్ డీబీటీ) రూ.34,32,74,929 లబ్ధి ప్రజలు పొందారు.


జాలిపూడిలో పేదలకు ఇంటి స్థల పట్టా అందిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి (ఫైల్)


గ్రామంలో కట్టిన సచివాలయం

అభివృద్ధి ఇలా..

జగనన్న ప్రభుత్వం గ్రామంలో కోట్ల రూపాయాలు వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేసింది. ఓవర్‌హెడ్ ట్యాంక్, సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ క్లినిక్ భవనాలు నిర్మించారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ కుళాయి ఏర్పాటుచేశారు. రూఅర్బన్ నిధులతో సీసీ రోడ్లు, పక్కా డ్రెయినేజీ నిర్మించారు.


ప్రధానరోడ్డు వద్ద డ్రైనేజీ పనులు చేస్తున్న దృశ్యం


జాలిపూడిలో అభివృద్ధి చేసిన సీసీ రోడ్డు

పథకం	లబ్ధిదారులు	ఖాతాలో జమైన నగదు
వైఎస్సార్ పెన్షన్ కానుక	758	7,64,21,250
అమ్మఒడి	501	2,27,93,823
వైఎస్సార్ రైతు భరోసా	329	1,37,96,850
వైఎస్సార్ కాపునేస్తం	36	1,41,0000
వైఎస్సార్ చేయూత	387	1,59,93,750
వైఎస్సార్ వాహనమిత్ర	61	19,40,000
జగనన్న తోడు	47	24,76,327
ఈబీసీ నేస్తం	14	4,0,5000
సున్నావడ్డీ పంట రుణాలు	93	1,34,067

101 మంది జగనన్న విద్యా కానుక, వసతిదీవెన, 342 మంది ఇళ్ల స్థలాలు, 1,228 మంది ఆరోగ్యశ్రీ సేవలు పొందారు. వీరితోపాటు వందల సంఖ్యలో పేదలు మొత్తంగా 35 సంక్షేమ పథకాలను అందుకున్నారు.

మళ్లీ జగనే ముఖ్యమంత్రి



సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై అందరూ సంతోషంగా ఉన్నారు. ప్రభుత్వం అర్హత గల నాలాంటి పేదలు అందరికీ సంక్షేమ పథకాలను అందించింది. ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు జరిగాయి. రోడ్లు వేశారు. తాగు నీరు వస్తోంది. ఇంటికే వచ్చి పింఛన్ ఇస్తున్నారు. అందుకే జనం మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలంటున్నారు. అందరూ ఆయనకే ఓటు వేస్తాం అంటున్నారు. – ఎస్ కుమారి, గ్రామస్తురాలు

పథకాలతో ఆనందం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాయి. నా కుటుంబమే ఇందుకు నిదర్శనం. మా అమ్మకు చేయూత వచ్చింది. నాకు స్థలం వచ్చింది. మా అబ్బాయికి జగనన్న విద్యా దీవెన ఇచ్చారు. నాలాంటి వందలాది కుటుంబాలు సంక్షేమ పథకాలు అందుకుని సంతోషంగా జీవిస్తున్నాయి. మా గ్రామంలో మౌలిక వసతులు, స్కూల్ అభివృద్ధి చెందాయి. – కాకర్ల తంబి, జాలిపూడి

ఎమ్మెల్యే కొఠారు పరామర్శలు

దెందులూరు: దెందులూరులో అనారోగ్యంతో బాధపడుతున్న వైఎస్సార్ సీపీ నాయకుడు కట్టా వెంకటేశ్వరరావును శుక్రవారం ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, వైఎస్సార్ సీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు పరామర్శించారు. అనంతరం కంద్రిక నర్సింహాపురంలో చిలకా గురవయ్య కుమారుడిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న సరిపల్లి కుటుంబరావును పరామర్శించారు. రామారావుగూడెంలో ఇటీవల మృతి చెందిన కాలి మురళీ కుటుంబ సభ్యులను వారి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే వెంట పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పోకల రాంబాబు, ముప్పవరం సర్పంచ్ మెండెం సంతోష్‌కుమార్, రామారావుగూడెం సర్పంచ్ పర్వతనేని శ్రావణి సుధీర్, పార్టీ అధ్యక్షుడు పర్వతనేని వెంకట్రాజు, పార్టీ నాయకుడు పర్వతనేని నరేంద్ర, బాబ్జి, దెందులూరు సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

ఉత్సాహంగా వాలీబాల్ పోటీలు

ఏలూరు రూరల్ : ఏలూరు రూరల్ మండలం గుడివాకలంకలో ఈనెల 30న ప్రారంభమైన శ్రీకోదండరామ వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. ఏటా జరిగే ఈ పోటీలు 30వ తేదీన ముగుస్తాయి. కొల్లేరు గ్రామాల జట్లు మాత్రమే పాల్గొంటాయి. నాకౌట్ విధానంలో తలపడి విజయం సాధించిన జట్లు ఫైనల్‌కు చేరుకుంటాయి. శుక్రవారం సాయంత్రం స్థానిక బీసీ కాలనీలోని వాలీబాల్ కోర్టులో దేవీచింతపాడు, శివరావుపాడు జట్లు తలపడ్డాయి. ఫ్లడ్‌లైట్ల వెలుగుల్లో సాగిన ఈ మ్యాచ్‌ను అభిమానులు ఆసక్తిగా తిలకించారు. శనివారం నిర్వహించే ఫైనల్‌లో గెలుపొందిన జట్టుకు రూ.35 వేలు బహుమతితో పాటు ట్రోఫీ, ద్వితీయ స్థానం సాధించిన జట్టుకు రూ.25 వేలు, తృతీయ స్థానానికి రూ.15 వేలు, నాల్గో స్థానంలో నిలిచిన జట్టుకు రూ.10 వేలు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు.

మానవాళి కోసమే ప్రభువు శిలువ బలియాగం

ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

పెదవేగి : మానవ పాప పరిహారార్థమై ప్రభువైన ఏసుక్రీస్తు మరణ కొయ్యకు వేలాడ తీయబడ్డారని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. శిలువలో బలియాగమైన కారణంగా పవిత్ర ఉపవాస గుడ్‌ఫ్రైడే ప్రార్థనలు బాపిరాజుగూడెం, విజయరాయి, వేగివాడ, దుగ్గిరాలలో ఆయా విచారణ గురువుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పెదవేగి మండలం బాపిరాజుగూడెంలో ఆర్‌సీఎం చర్చి విచారణ గురువు దాసరి రాజు ఆధ్వర్యంలో క్రీస్తు బలియాగ విశేషాలను ప్రదర్శన రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. విజయరాయిలో ఫాదర్ దివాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శిలువ మార్గంలో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వీధుల్లో మండే ఎండలో శిలువను మోసిన ఎమ్మెల్యేకి ప్రజలు నీరజనాలు పలికి, కాళ్లు కడిగారు. క్రైస్తవ దీక్షాపరులు, ఉపదేశులు, విశ్వాసులతో కలిసి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు.

వేగివాడ విచారణ గురువు ఫాదర్ పాస్కలి ఆధ్వర్యంలో క్రైస్తవ విశ్వాసులు, దీక్షపరులు, సంఘస్తులు, కన్యస్త్రీలు గుడ్‌ఫ్రై డే శిలువ మార్గంలో పాల్గొన్నారు. ఫాదర్ పాస్కలి దివ్యబలిపూజ అర్పించారు.ఈ ప్రార్థనల్లో విశ్వాసులు, దీక్షాపరులు పాల్గొన్నారు.


విజయరాయిలో శిలువ మోస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి


భీమడోలు చర్చిలో దివ్యపూజాబలిని సమర్పిస్తున్న డీపాల్ కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ అరుణ్

చర్చిల్లో ఉపవాస ప్రార్థనలు

భీమడోలు: క్రైస్తవులు గుడ్‌ఫ్రైడే (పవిత్ర శుక్రవారం)ను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. చర్చిల్లో గురువారం రాత్రి నుంచి శుక్రవారం సాయంత్రం వరకు ప్రత్యేక ప్రార్థనలు, ఏసుక్రీస్తు శిలువను మోసిన ఉదంతాన్ని జ్ఞాప్తికి తెస్తూ శిలువ మార్గాన్ని అనుసరించారు. భీమడోలు, గుండుగొలను, పూళ్ల, పెదలింగంపాడులో గుడ్‌ఫ్రైడే పురస్కరించుకుని క్రైస్తవాలయాల్లో ఉపవాస ప్రార్థనలు చేసారు. భీమడోలు ఆర్‌సీఎం దేవాలయంలో ఫాదర్ షింటో ఆధ్వర్యంలో గురువారం ఏసు ప్రభువు తన 12 మంది శిష్యులకు పాదాలు కడిగిన విధానంగా చర్చిలోని 12 శిష్యులకు కాళ్లను కడిగారు. శుక్రవారం ఆలయంలో ప్రత్యేక ఉపవాస ప్రార్థనలు చేసారు. ఆర్‌సీఎం చర్చి వద్ద ప్రత్యేక ప్రార్థనల అనంతరం పరిశుద్ధ శిలువ యాత్రను ప్రారంభించారు. ఫాదర్లు షింటో, జింటో, జోషి సిలువను మోయగా విశ్వాసులు, మాలధారులు పురవీధులో క్రైస్తవ గీతాలను ఆలపిస్తూ శిలువ మార్గాన్ని నిర్వహించారు. ఆర్‌సీఎం చర్చి వద్ద నుంచి ప్రారంభమైన ర్యాలీ గాంధీబొమ్మ, హైస్కూలు రోడ్డు మీదుగా భీమడోలు జంక్షన్‌కు వచ్చి అక్కడ నుంచి చర్చి వద్దకు చేరుకున్నారు. చర్చిలో ఏలూరు డీపాల్ కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ అరుణ్ దివ్యపూజా బలి కార్యక్రమాన్ని నిర్వహించి వాక్యాన్ని అందజేశారు. పెదలింగంపాడులోని ఆర్‌సీఎం చర్చి విచారణకర్త ఫాదర్ షింటోతో పాటు మాలధారులు, పెద్దలు, విశ్వాసులు, మహిళలు సిలువ మార్గాన్ని సాగించారు. గుండుగొలనులో ఆర్‌సీఎం ఫాదర్ జయప్రకాష్ ఆధ్వర్యంలో సంఘం పెద్దలు, విశ్వాసులు శిలువ యాత్ర చేపట్టారు. విచారణ కర్త ఫాదర్ షింటో, డీపాల్ ప్రిన్సిపల్ ఫాదర్ నెల్సన్, డైరెక్టర్లు జోషి, జింటో, కన్యస్త్రీలు, డీపాల్ విన్సెంట్ సొసైటీ సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.


భీమడోలులో శిలువ మార్గాన్ని నిర్వహిస్తున్న గురువుల పాదాలను కడుతున్న విశ్వాసులు


శిలువ మోస్తూ క్రైస్తవుల ర్యాలీ

దెందులూరులో..

దెందులూరు: దెందులూరు సాల్వేషన్ ఆర్మీ చర్చిలో గుడ్‌ఫ్రైడే సందర్భంగా కోర్ ఆఫీసర్ రమణయ్య, కొవ్వలి సాల్వేషన్ ఆర్మీ చర్చిలో కోర్ ఆఫీసర్ సుబ్బారావు, బేతేలు చర్చిలో పాస్టర్ విలియమ్స్, పోతునూరు, దోసపాడు చర్చిల్లో ఫాదర్ డేవిడ్, దెందులూరు మన్నా చర్చిలో పాస్టర్ బెంజనమెన్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు, ర్యాలీలు నిర్వహించారు.

నూకాలమ్మ రజత వస్త్రానికి వెండి సమర్పణ

జంగారెడ్డిగూడెం: పట్టణంలోని నూకాలమ్మ అమ్మవారు శుక్రవారం విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి ఉత్సవమూర్తికి పంచామృతాలు, పుణ్య నదీజలాలు, వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకాలు చేశారు. మూల విరాట్‌కు ఏకాదశ హారతి పూజలు, వేదదర్బారు సేవ, చతుర్వేద స్వస్తి, నీరాజన మహా మంత్ర పుష్పం, సాయం సంధ్యాహారతి పూజలు ప్రధాన అర్చకులు మనోజ్ శర్మ నిర్వహించారు. ఆలయ చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ మాట్లాడుతూ అమ్మవారి రజత వస్త్రం తయారీకి అన్నపూర్ణ డీజే ఫ్యాషన్స్ సత్తిబాబు, వీరమణి కుటుంబ సభ్యులు 5 తులాల వెండిని, అంటియాకుల శ్రీకాంత్ రేణుక దంపతులు 5 తులాల వెండిని సమర్పించారన్నారు. అలాగే వల్లభనేని అనంతలక్ష్మి కుమారుడు సురేంద్ర ఆలయ అభివృద్ధికి రూ.5,116 సమర్పించారన్నారు. పట్టణ ప్రముఖులు, మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు, నూకాంబిక సేవా బృందం సభ్యులు పాల్గొన్నారు.


అమ్మవారి రజత వస్త్రం నిమిత్తం వెండిని సమర్పిస్తున్న భక్తులు

కొబ్బరి బొండాల దొంగతనంపై కేసు నమోదు

పెదవేగి : లక్ష్మీపురం పంచాయతీ దిబ్బగూడెంలోని కొబ్బరితోటలో కొబ్బరి బొండాలు దొంగతనంగా కోసుకుపోయిన ఘటనపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు పెదవేగి ఎస్సై వి.రాజేంద్రప్రసాద్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కొప్పులవారిగూడెం గ్రామానికి చెందిన రైతు ముసునూరు ప్రసాద్‌కు చెందిన కొబ్బరితోటలో ఈ నెల 27న సొంగా కాసులు, ఎర్ర సుబ్బారావు, మరి కొంత మంది వ్యక్తులు అక్రమంగా ప్రవేశించి దొంగతనంగా కొబ్బరి బొండాలను కోసుకుపోయారు. దీంతో రైతు ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బీసీలంతా సీఎం జగన్ వెంటే

ఏలూరు టౌన్: రాష్ట్రంలోని బీసీలంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వెంటే ఉన్నారని ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని అన్నారు. ఏలూరు శ్రీరాంనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఇటీవల వైఎస్సార్‌సీపీ ఏలూరు నగర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన బంకురు వెంకటేశ్వరరావు ఎమ్మెల్యే నానిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలంతా వైఎస్సార్ సీపీకి అండగా నిలుస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో 175 స్థానాలనూ కైవసం చేసుకునేందుకు పార్టీ శ్రేణులంతా సమష్టిగా కృషి చేయాలని కోరారు. ఏలూరు నియోజకవర్గంలో ప్రతి పేద, మధ్యతరగతి వర్గాలకు మేలు చేసిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ అని అన్నారు. సంక్షేమ పతకాలతో లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలిచి ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని ఎమ్మెల్యే నాని కోరారు. కార్యక్రమంలో పార్టీ బీసీ సెల్ నగర అధ్యక్షుడు లక్కోజు రాజగోపాలాచారి, నాయకులు దారపు తేజ పాల్గొన్నారు.


ఎమ్మెల్యే ఆళ్ల నానిని కలిసిన బీసీ సంఘ నేతలు

పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- బొమ్మిడిలో విస్తృత ప్రచారం
- ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు

ఉంగుటూరు: పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తూ అన్ని వర్గాలకు మేలు చేస్తున్న జగన్‌ను మరోసారి సీఎం చేయాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మండలంలోని బొమ్మిడిలో శుక్రవారం వైఎస్సార్ సీపీ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పాల్గొన్న వాసుబాబు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ప్రతిపక్షాలు కల్లబొల్లి మాటలు చెప్పి మోసం చేస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

గత ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నీ చిత్తశుద్ధితో అమలు చేశారన్నారు. ఇచ్చిన హామీల్లో 99శాతం అమలు చేసి అందరి మన్ననలు పొందుతున్నారన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్ సీపీని గెలిపించి, జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. బొమ్మడిలో నిర్వహించిన ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మరడా మంగారావు, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కోరిపల్లి జయలక్ష్మి, ఎస్సీ మాజీ చైర్మన్ మరడ రమావతి, పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, మేడవరపు మోహన్, తాటినుపాక వరహాలు, మేడవరపు కిరణ్, మద్దాల త్రిమూర్తులు, బాధరాల సుబ్రహ్మణ్యం, యాతం నారాయణరావు, తాటిపాక చిట్టిబాబు, మరుకుర్తి ధనుంజయ, హనుమంతు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


బొమ్మిడిలో ప్రజలకు అభివాదం చేసి సమస్యలు అడిగి తెలుసుకుంటున్న పుప్పాల వాసుబాబు

సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం

పెదపాడు: పేదలకు మేలు జరగాలంటే జగనన్నే ముఖ్యమంత్రి కావాలని పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ అక్కినేని గోపి తెలిపారు. పెదపాడు మండలంలోని రాజుపేటలో నేను సిద్ధం మా ఊరు సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రభుత్వం సంక్షేమ పాలన ప్రజలకు అందించాలంటే మరలా జగన్‌మోహన్‌రెడ్డి మరలా ముఖ్యమంత్రి కావాలన్న విషయం గుర్తుపెట్టుకోవాలని ప్రజలకు వివరించారు. దెందులూరు నియోజకవర్గాన్ని అబ్బయ్యచౌదరి ఎంతో అభివృద్ధి చేశారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి అబ్బయ్యచౌదరి, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌ను ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజుపేట సర్పంచ్ తొందురు క్రాంతికుమార్, నాయకులు పాల్గొన్నారు.


రాజుపేటలో ప్రజలకు పథకాలను వివరిస్తున్న అక్కినేని రాజశేఖర్, అక్కినేని గోపి

లయన్స్ క్లబ్‌కు అవార్డు

ఉంగుటూరు: చేబ్రోలు లయన్స్ క్లబ్‌కు 2022-23 సంవత్సరానికి జిల్లా ఎక్సలెన్స్ అవార్డు వరించింది. క్లబ్ 2022-23 సంవత్సరానికి అధ్యక్షులుగా వ్యవహరించిన సీతాల సత్యనారాయణ మాట్లాడుతూ గతేడాది చేబ్రోలు లయన్స్ క్లబ్ నిర్వహించిన సేవా కార్యక్రమాలు, రూ. 60 లక్షల వ్యయంతో క్లబ్ ఆడిటోరియం అభివృద్ధి తదితర కార్యక్రమాలను గుర్తించి అవార్డు అందించారని చెప్పారు. గురువారం ఏలూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ జాక్సన్, గట్టిం మాణిక్యాలరావు చేతుల మీదుగా అవార్డును అందుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బెస్ట్ జోన్ చైర్‌పర్సన్‌గా వంకా ప్రతాప్ అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో కార్యదర్శి అడపా శోభారాణి, జోన్ చైర్‌పర్సన్ వంకా ప్రతాప్, జిల్లా చైర్‌పర్సన్ గుణ్ణం బుల్లబ్బాయి పాల్గొన్నారు.


అవార్డును అందుకుంటున్న చేబ్రోలు లయన్స్ క్లబ్ సభ్యులు